RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

గురువారం 15 అక్టోబర్ 2025

quicktodaynews.com



## 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాజ్యాంగ సవరణ చెయ్యాలి

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్




**మిర్యాలగూడ, అక్టోబర్ 15 (క్విక్ టుడే న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు సాధించాలంటే, రాజ్యాంగ సవరణ అవసరమని, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం, పార్లమెంటును సమావేశ పరిచి, బీజేపీ, కాంగ్రెస్ జాతీయ పార్టీల అన్నిటి మద్దతుతో, భారత రాజ్యాంగంన్నీ సవరించాలి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయినప్పటికీ రాష్ట్ర హై కోర్టు తీర్పుకు భిన్నంగా, ఉండే అవకాశం దాదాపుగా లేదని, అనేక న్యాయ సమీక్షలు గతంలో ఉన్న అనుభవాలు చెబుతున్నాయన్నారు. మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక, మద్రాస్ హైకోర్టులు ఇచ్చిన, తీర్పులు సారాంశంల గుణపాఠాలు మనకు ఉన్నాయన్నారు. అందుకే అప్పుడు తమిళనాడు రిజర్వేషన్లు 9వ షెడ్యూల్ చేర్చారని పేర్కొన్నారు.తెలంగాణ బీసీ రిజర్వేషన్లు 42 శాతం విద్య, ఉద్యోగ, స్థానిక ఎన్నికల్లో సాధించాలంటే, ఆ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్డ్ లో చేర్చాలి అంటే, రాజ్యాంగ సవరణ తప్పనిసరి అని, వెంటనే పార్లమెంట్ ను సమావేశపరిచి లోకసభ, రాజ్యసభల్లో బిల్లు పాస్ చేసి, రాష్ట్రపతితో సంతకం పెట్టిస్తేనే, రెండు బిల్లులు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు సార్ధకత దక్కుతుంది. లేదంటే బీసీల పరిస్థితి ఆగం ఐతది అని పేర్కొన్నారు.

## ఘనంగా సత్యం జన్మదిన వేడుకలు



**హైదరాబాద్,అక్టోబర్ 15(క్విక్ టుడే):**

విశ్వకర్మ ముద్దుబిడ్డ సత్యం జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి విశ్వకర్మ సమాజ ప్రముఖులు, స్నేహితులు, బంధువులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.తెలంగాణ శ్రీనివాస చారి ఆధ్వర్యంలో విశ్వకర్మల నాయకుడు సత్యం గారిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన సమాజ సేవ, యువతకు ప్రేరణగా నిలిచే వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు.అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. స్నేహభావంతో నిండిన ఈ వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరు సత్యంకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటింటా పోషణ మాసం సంబరాలు



**రాజేంద్రనగర్ (అక్టోబర్ 15)**

రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీ అనుమా నగర్, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా పోషణ మాసం సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమారాణి, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు సుగుణ, బస్తీ దావకాన డాక్టర్ వినీత్ లు హాజరై పోషణ మాసం కార్యక్రమం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా కిశోర బాలికలకు రక్తహీనత, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి పరిశుభ్రత, సమతుల ఆహారం గురించి కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. కిషోర్ బాలికలు ప్రధానంగా ఆకుకూరలు పండ్లు కూరగాయలు గుడ్లు, పాలు వంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలని వారు కిశోర బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్ లక్ష్మి ఐ లలిత ఏం సంగీత ఆశా వర్కర్లు ఈ.మీనా, టీ.మీనాలు పాల్గొన్నారు.

## తాళాలు పగలగొట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి ప్రవేశించిన పేదలు

### ఎమ్మార్వో గో బ్యాక్ అంటూ నినాదాలు విద్యుత్ సరఫరా నిలిపివేసిన అధికారులు చీకటిని సైతం లెక్కచేయని పేదలుపేదల పక్షమా...!పెద్దలపక్షమా...!తెలుసుకునే సమయం ఆసన్నమైంది.

**తొర్రూర్ అక్టోబర్ 15(క్విక్ టుడే న్యూస్)**

పట్టణ కేంద్రంలోని గోపలగిరి రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు పంచకుండా అధికారులు జాప్యం చేయడంతో గత కొన్ని రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేదలతో కలిసి నిరసన ధర్నా కార్యక్రమాలు చేపట్టిన కూడా అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో బుధవారం సాయంత్రం సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు చేరి తాళాలు పగలగొట్టి ఇళ్లలోకి ప్రవేశించారు.

ఈ సమాచారం అందుకున్న వెంటనే తహసిల్దార్ రెవిన్యూ సిబ్బంది పోలీసు అధికారులు అక్కడకు చేరుకొని పేదలను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయగా ఆగమని కోరిన వారు వినకుండా ఎమ్మార్వో గో బ్యాక్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాకు ఇవ్వాలి అంటూ నినాదాలు చేశారు. చీకటి అయిన కూడా ఆందోళన కొనసాగుతుండగా మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, ఇవ్వకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని చీకటిలో పేదలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత తహసిల్దార్ దే అని హెచ్చరించారు.అనంతరం సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సిపిఎం నాయకులను, ప్రజలను నచ్చజెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఉద్రిక్తత తగ్గలేదు. పేదవారికి "మాకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు వచ్చేంతవరకు మా పోరాటం ఆగదు" అని హెచ్చరించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై సిపిఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. సీపీఎం





పోరాటాలు వర్ధిల్లాలని అంటూ నినాదాలు చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూములు వచ్చేలా చూడాలని కోరారు.

## లక్కారం చెరువు నిండి అలుగుతారా ఊర చెరువులకు వర్షపు నీరు భారతీయ జనతా పార్టీ డిమాండ్





**చౌటుప్పల్ అక్టోబర్ 15**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ శాఖ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఊర చెరువు ని పుర బిజెపి ప్రముఖులు సందర్శించడం జరిగింది. ఈ యొక్క వర్షాకాలంలో లకారం చెరువు నిండి అలుగు ద్వారా చౌటుప్పల్ ఊర చెరువులోకి వర్షపు నీరు వచ్చి ఊర చెరువు నిండితే చౌటుప్పల్ పుర ప్రజలకు దహన సంస్కారాలకు సంబంధించినటువంటి స్థలం మునిగిపోయే అవకాశ ఉన్నందున స్థానిక అధికారులు కల్పించుకొని ప్రజలకు దహన సంస్కారాలకు శాశ్వత పరిష్కారం చూపెట్టగలరని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు చౌటుప్పల్ ప్రజల తోటి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నాం అదేవిధంగా చౌటుప్పల్ ఊర చెరువు నిండి అలుగు పోస్తే వలిగొండ రోడ్డు లోపల గల ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాల వలన బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నందున ఆ యొక్క ఆక్రమ కట్టడాలను నిలుపుదల చేసి ప్రభుత్వ స్థలాన్ని రక్షించవలసిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ యొక్క కార్యక్రమంలో పూల అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ శంకరయ్య మున్సిపల్ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్ మారగోని గణేష్ బూతు అధ్యక్షులు పాశం భారత్ ఎర్రగోని సత్యనారాయణ గుండె పల్లి వెంకటరెడ్డి పబ్బు నాగరాజు బి మనోజ్ సివిఎస్ జగన్ తదితరు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీష్

**రాజేంద్రనగర్ ,అక్టోబర్ 15**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.చౌదరిగుడా మరియు సుల్తాన్ పల్లి గ్రామంలలో బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల సమావేశం బుధవారం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుర్కుంట సతీష్ మరియు బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు, శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, రాజాశేఖర్ లతో కలిసి హాజరైయ్యారు. ఈ



సందర్భంగా బుర్కుంట సతీష్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎలక్షన్ లో గులాబీ జెండా ఎగురవేయాలని అందుకుగాను బీఆర్ఎస్ పార్టీని విజయతీరాలకు తీసుకుపోవాలని దానికి కార్యకర్తలు అందరూ సన్నద్ధం కావాలన్నారు. నూతనంగా బిఆర్ఎస్ పార్టీ లోకి కటికల చింటూ మరియు కొమ్ము కిరణ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు

**మేడ్చల్ ఇంచార్జ్, అక్టోబర్క్విక్ టుడే న్యూస్)**

శామీర్ పేట, డోలు దరువు శివసత్తుల పూనకాలతోఎంతో ఉత్సాహంగా శ్రీ రేణుక ఎల్లమ్మతల్లికి బోనాలను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి 8వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి భోనాలను చేశారు. గ్రామం నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి, మాతమ్మలకు రెండు బోనాలను గౌడ కులస్తులతో పాటు గ్రామంలోని భక్తులు బోనాలను తీసుక వెల్లి సమర్పించారు.

అలాగే అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



